# ఎన్.పి.ఇ.జి.ఇ.ఎల్. మోడల్ క్లస్టర్ పాఠశాలలో చేపట్టదగిన వృత్తి విద్యా కోర్సులు

- టైలరింగ్ మరియు డ్రెస్ డిజైనింగ్
- శారీ పెయింటింగ్, డైయింగ్, ప్యాచ్‌వర్క్, బంజారా వర్క్,ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కుందన్ వర్క్, జర్దోసి.
- శారీ రోలింగ్ మరియు డ్రైక్లీనింగ్
- పని అనుభవం పీరియడ్స్(ఎస్.యు.పి.డబ్ల్యూ) ద్వారా తయారు చేసే ఫినాయిల్, క్లీనింగ్ పౌడర్, వాషింగ్ పౌడర్, సబ్బులు, లిక్విడ్ సోప్, వాస్‌లీన్, సర్ఫ్, జండూబామ్ మొదలగునవి.
- అగర్‌బత్తీ తయారీ
- క్యాండిల్ తయారీ
- చాక్‌పీస్ తయారీ
- సాఫ్ట్‌టాయిస్ తయారీ
- ఎలక్ట్రిక్ రిపేర్
- సైకిల్ రిపేర్
- బుక్ బైండింగ్
- బేకరీ వస్తువుల తయారీ
- పుట్ట గొడుగుల మరియు వానపాముల పెంపకం(వర్మీకంపోస్ట్)
- ఉలెన్ మరియు జూట్‌తో అల్లికలు
- స్క్రీన్ ప్రింటింగ్ మరియు లామినేషన్
- హెర్బల్ ఉత్పత్తుల తయారీ
- బేకరీ ఫుడ్స్ తయారీ
- బొట్టుబిళ్ళల తయారీ
- డి.టి.పిలో శిక్షణ
- కళాత్మక(డెకరేటివ్) వస్తువుల తయారీ
  ఉదా: డ్రాయింగ్, పెయింటింగ్
- జీవన నైపుణ్యాలపై శిక్షణ
  ఉదా: కరాటే, యోగ.

"ఆడపిల్లకి కావలసింది గోరంత ప్రోత్సాహం కొండంత జాలికాదు"

## III. అదనపు కార్యక్రమాలు(additional interventions)

(కేటాయించిన మొత్తము రూ|| 60,000)

ఎ) చదువులో వెనుకబడిన బాలికల కోసం ప్రత్యేక సామాగ్రి

**( Remidial and Supportive Meterial for Slow Lerners)**

- వర్క్‌బుక్స్
- కృత్యనిధికథల పుస్తకాలు సంసిద్ధతా కార్డులు / కిట్
- చార్ట్‌లు
- అభ్యసనా కార్డులు

బి) వాలంటీర్ల ఏర్పాటు

ఈ క్రింది పనుల నిమిత్తము అవసరాల మేరకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని వారికి గౌరవ వేతనము ఇవ్వాలి.

- వృత్తి విద్యాకోర్సులలో శిక్షణనిచ్చే వాలంటీర్లు (ఆరు మాసముల కొరకు)
- చదువులో వెనుకబడిన బాలికలకు శిక్షణనిచ్చే వాలంటీర్లు (మూడు మాసముల కొరకు)
- అభద్రతా వాతావరణంగల మారుమూల ప్రాంతాల నుండి బాలికలను పాఠశాలకు తీసుకొని రావడానికి ఎస్కార్ట్‌గా పనిచేయు వాలంటీర్లు.

సి) పూర్వప్రాథమిక విద్యాకేంద్రాలు / చిన్నారుల వికాస కేంద్రాలు(E.C.E.లు)



చిన్నారుల వికాస కేంద్రం

- క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు లేనిచోట 3-5సం॥ పిల్లల కోసం పూర్వప్రాథమిక విద్యా కేంద్రాలను ఏర్పాటుచేయాలి.
- కేంద్రంలో ఒక బోధకురాలిని నియమించాలి.
- వాలంటీర్ కనీసం 10వ. తరగతి ఉత్తీర్ణత పొంది స్థానికురాలు అయి ఉండాలి.
- ఒక క్లస్టర్ పరిధిలో రెండు కేంద్రాలను ఏర్పాటుచేయాలి.

### డి) స్వల్పకాలిక బ్రిడ్జి క్యాంపు (Short Term Motivational Camp)

అ) క్లస్టర్ పరిధిలో ఉన్న బడిబయట బాలికలు మరియు బడికి సక్రమంగా హాజరుకాని బాలికల కోసం ఒక నెలరోజులపాటు ఈ బ్రిడ్జి క్యాంపును క్లస్టరులో ఏర్పాటుచేయాలి. వీరికి చదువుపట్ల ఆసక్తిని కలిగించి విద్యాప్రవంతిలోనికి తీసుకురావాలి. (హాస్టళ్ళు / కస్తూర్బా బాలికా విద్యాలయాలు / ఆర్.బి.సి కేంద్రాలు / రెగ్యులర్ పాఠశాలలు)

- క్యాంపులో 20మంది బాలికలను చేర్పించాలి.
- ప్రతీ బాలికకు 300 రూ॥ చొప్పున ఖర్చులకై వినియోగించాలి.

ఆ ) ఓపెన్ స్కూల్ ఉన్నచోట అవసరమైతే బాలికల ఫీజు, మరియు అభ్యసనా సామాగ్రికి అయ్యే ఖర్చు దీనిద్వారా చెల్లించాలి.

### ఇ) ఉపాధ్యాయులకు అవగాహన మరియు శిక్షణ (Teacher training)

- జిల్లాస్థాయి, మండలస్థాయి రిసోర్స్ పర్సన్లకు మరియు క్లస్టర్ స్థాయి మహిళా ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి.
- బాలికల విద్య, బాలికల సమస్యలు, లింగవివక్షతకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సులను నిర్వహించాలి.

### ఎఫ్) మోడల్ క్లస్టర్ పాఠశాలలకు నిర్వహణ గ్రాంటు రూ॥లు( Maintenance grant)

ఎన్.పి.ఇ.జి.ఇ.ఎల్ కార్యక్రమాల నిర్వహణకై మోడల్ క్లస్టరు పాఠశాలలో ఈ గ్రాంటు వినియోగించాలి.

ఉదా॥ రిజిష్టర్ల కొనుగోలు, డాక్యుమెంటేషన్, డిటిపి, ఫోటోలు, కార్పెట్లు మొదలగునవి.

### జి) ఉత్తమ పాఠశాలలకు అవార్డులు ( Awards to best schools)

క్లస్టర్ పరిధిలోని రెండు పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా గుర్తించి అవార్డులను అందజేయాలి. ఈ అవార్డు కింద ఇచ్చిన మొత్తమును (రూ॥ 2500 ల చొప్పున) ఆయా పాఠశాలల అవసరాల నిమిత్తము వినియోగించాలి. కొనుగోలు చేసిన వస్తువులను స్టాక్ రిజిష్టరులో నమోదుచేయాలి.

*"ఆత్మ స్థైర్యం, అంతులేని విశ్వాసం అమ్మాయికి అలంకారం"*

ఉత్తమ పాఠశాలల ఎంపిక ఈ క్రింది అంశాల ఆధారంగా జరగాలి.

- బాలికల నమోదు, నిలకడ,
- **CLAPS** లో ఫలితాలు.
- పాఠశాలలో బాలికల స్నేహపూరిత వాతావరణం.
- బాలికల సమస్యలపట్ల ఉపాధ్యాయుల స్పందనతీరు.
- రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ
- మరుగుదొడ్ల వినియోగం - నిర్వహణ.
- బాలికల విద్యకు సమాజ సహకారం / భాగస్వామ్యం
- పాఠశాల పచ్చదనం, పరిశుభ్రత
- మధ్యాహ్నభోజన అమలు తీరు

## IV) సమాజ చైతన్య కార్యక్రమాలు ( **Community mobilization and management**)

ఈ నిధులను క్రింది కార్యక్రమాలకై వినియోగించాలి.

- ❖ క్లస్టర్ కోఆర్డినేటర్‌కు జీతభత్యాలు చెల్లించుటకు
- ❖ విజయగాథలను సి.డిల ద్వారా చిత్రీకరించడానికి మరియు జిల్లాస్థాయిలో నిర్వహించే శిక్షణా సమీక్షా సమావేశాలకయ్యే ఖర్చుల కొరకు
- ❖ జిల్లా స్థాయిలో బాలికల విద్యకు సంబంధించిన శిక్షణ మరియు కార్యశిబిరాలు నిర్వహించుటకు, కరదీపికలు తయారు చేయుటకు మరియు డాక్యుమెంటేషన్ కొరకు.
- ❖ **NPEGEL** కార్యక్రమాల కోసం నియమించుకున్న వాలంటీర్లకు శిక్షణనివ్వడానికి.
- ❖ ఈ కార్యక్రమానికి వినియోగించబడే అదనపు సిబ్బంది జీతభత్యాలకు, వాహన ఖర్చుల కొరకు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమతా సొసైటీ పనిచేయుచున్న జిల్లాలలో వారికి రాష్ట్ర స్థాయి సర్వ శిక్షా అభియాన్ ద్వారా నిధులు కేటాయించబడి వారి ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

*"అదృష్టం నిరంతర పరిశ్రమ అడుగు జాడలలో నడచి వస్తుంది"*

## NPEGEL - మోడల్ క్లస్టర్ పాఠశాలల్లో అంశాల వారిగా నిధుల వినియోగం

**Rs. In lakhs**

| S.No. | Activities | 2003-05 | 2005-06 | 2006-07 |
|---|---|---|---|---|
| 1 | అ) భవన నిర్మాణం ( తిరిగి పొందనివి) | 2.0 | 2.0 | 2.0 |
| | ఆ) బాలికలకు స్నేహ పూరిత వాతావరణమునకు కావలసిన అంశములు | | | |
| | I) త్రాగునీరు | | | |
| | ii) మరుగుదొడ్లు | | | |
| | iii) కరెంటు సౌకర్యం, ప్రహరీగోడ మొ।। | | | |
| 2 | బాలికలకు స్నేహ పూరిత వాతావరణమునకు కావలసిన సౌకర్యాలు | 0.3 | 0.3 | 0.3 |
| | అ) గ్రంథాలయ పుస్తకాలు(రూ।। 10 వేలు) | | | |
| | ఆ) ఆట వస్తువులు మరియు సంగీత పరికరాలు(రూ।। 10 వేలు) | | | |
| | ఇ) వృత్తి విద్యా పరికరాలు మరియు ముడివస్తువులు(రూ।। 10 వేలు) | | | |
| *3 | అదనపు కార్యక్రమాలు | 0.59 | 0.5 | 0.6 |
| 4 | సమాజ చైతన్యము మరియు నిర్వహణ ఖర్చు | 0.2 | 0.08 | 0.174 |
| | **మొత్తము** | 3.09 | 2.88 | 3.074 |

## *అదనపు కార్యక్రమాలు ( Recurring grant)

| | | | | |
|---|---|---|---|---|
| అ | రెమీడియల్ మెటీరియల్ | 0.2 | 0.02 | 0.2 |
| ఆ | పార్ట్‌టైమ్ వాలంటీర్లకు గౌరవభృతి | 0.09 | 0.15 | 0.09 |
| ఇ | మోడల్ క్లస్టర్ పాఠశాల నిర్వహణ | 0.04 | 0.04 | 0.04 |
| ఈ | చిన్నారుల వికాస కేంద్రాలు | 0.06 | 0.12 | 0.12 |
| ఉ | ఉపాధ్యాయులకు బాలికల విద్యపై శిక్షణ | 0.04 | 0.04 | 0.04 |
| ఊ | క్లస్టర్ పరిధిలోని పాఠశాలలకు అవార్డులు | 0.05 | 0.05 | 0.05 |
| ఋ | స్వల్పకాలిక బ్రిడ్జి క్యాంపు | 0.11 | 0.08 | 0.06 |
| | **మొత్తము** | 0.59 | 0.5 | 0.6 |